ప్రజాశక్తి
శనివారం 28 జనవరి 2023 8 పేజీలు
ప్రకాశం బాపట్ల







యాత్రనుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు వి.కృష్ణయ్య

కేంద్రం నమ్మకద్రోహం

- విభజన హామీలు సాధించే వరకు పోరాటం
- సిపిఎం రాష్ట్ర నాయకులు వి.కృష్ణయ్య
- ఒంగోలులో బస్సు యాత్రకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి నమ్మక ద్రోహం చేసిందని, విభజన హామీలు సాధించుకునే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని సిపిఎం రాష్ట్ర నాయకులు వి.కృష్ణయ్య పేర్కొన్నారు. విద్యార్థి, యువజన సంఘాలు, ప్రత్యేక హెూదా, విభజన హామీల సాధన సమితి చేపట్టిన 'ప్రత్యేక హెూదా సాధన సమర యాత్ర '2.0' శుక్రవారం ఒంగోలు చేరుకుంది. బస్సు యాత్రకు వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు ఘనస్వాగతం పలికారు. మంగమూరు జంక్షన్ నుండి సాయిబాబా గుడి వరకు ర్యాలీ చేపట్టి అనంతరం సభ నిర్వహించారు. సభకు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వి.కష్ణయ్య మాట్లాడుతూ విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నమ్మక ద్రోహం చేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఐదు కాదు పది సంవత్సరాలు ఇస్తానని తిరుపతి బహిరంగ సభలో ప్రధాని మోడీ చెప్పారన్నారు. హామీ ఇచ్చి ఎనిమిదిన్నర సంవత్సరాలు దాటినా ఇంతవరకు హామీల ఊసే ఎత్తకపోవడం దారుణమన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి కోసం సమరయాత్ర చేపట్టామని తెలిపారు. ప్రత్యేక హెూదా సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయ నాయకులు వారి స్వలాభం, పదవుల కోసం రాష్ట్ర, యువత ప్రయోజనాలు తాకట్టు పెడతామంటే చూస్తూ ఊరుకోమని ▶ 2లో

జిల్లా అధికారుల్లో

అంతర్మథనం..!

- గణతంత్ర వేడుకల్లో జరిగిన తప్పిదాలపైనే తర్జనభర్జన
- ముఖ్యనేతలకు ఫోన్లు చేసినా స్పందించకపోవడంతో ఉత్కంఠ
- జేసీ క్రియాశీలకంగా వ్యవహరించలేదంటున్న అధికారులు



రిపబ్లిక్ వేడుకలకు వచ్చిన ప్రజాప్రతినిధులు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

గణతంత్ర వేడుకల్లో జరిగిన తప్పిదాలపై జిల్లా అధికారుల్లో అంతర్మథనం మొదలైంది. వేడుకలకు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు వచ్చిన ప్రజాప్రతినిధులందరూ కలెక్టర్ ప్రసంగించే సమయంలో హఠాత్తుగా లేచి వెళ్లిపోయారు. అప్పటికే అక్కడ చాలా సేపు ఎండలోనే కూర్చున్నారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో అమర్యాదగా భావించిన నేతలు అక్కడ నుంచి వెనుదిరిగారు. ఈ పరిణామం జరిగిన కొద్దిసేపటికే అధికారుల్లో దీనిపై చర్చ మొదలైంది. పైకి కార్యక్రమాలు సజావుగా నిర్వహించినా కీలక జిల్లా నేతలు మనస్తాపం చెందడం అధికారులకూ సమస్యగానే మారింది.

గణతంత్ర వేడుకల్లో సమన్వయ లోపం స్పష్టంగా కనిపించింది. ఇక సాయంత్రం కలెక్టర్ ఆహ్వానించినా తేనీటి విందుకూ నేతలు అందరూ గైర్హాజరయ్యారు. ఎవరూ వెళ్లలేదు. ఫోన్లు చేసి జరిగిన తప్పిదాలపై వివరణలు ఇచ్చే యత్నం చేసినా నేతలు స్పందించలేదు. తేనేటి విందుకు గైర్హాజరుకావడంతో పరిస్థితి ఏమిటో కలెక్టర్ దినేష్‌కుమార్‌కు బోధపడింది. జరిగిన వ్యవహారంపై నేతలు మనస్తాపంతో ఉన్నారని స్పష్టంగా తెలుసుకున్నారు. ఏం చేయాలనే దానిపైనే తర్జనభర్జన పడుతున్నారు. అధికారుల్లోనూ ఉత్కంఠగానే ఉంది. పాలకపక్ష నేతలందరూ ఇప్పుడు కలెక్టర్, జేసీ, ఎస్పీలపై భగ్గుమంటున్నారు. లెక్కలేనితనంగా వ్యవహరించారనే చర్చ పాలకపక్ష నేతల్లో ఉంది. వేడుకలకు వస్తే అక్కడ కనీసం జిల్లా స్థాయి అధికారులను కొందరిని లైజనింగు చేయడానికి పెట్టాలి. నేతలను ఆహ్వానించాలి. వారికి తగిన ఏర్పాట్లు చూడాలి. ఇవేవీ లేవు. కార్యక్రమం నిర్వహణలోనే లోపాలు జరిగాయనే చర్చ ఉంది. ఎందుకంటే పాలకపక్ష నేతలతో సన్నిహితంగా ఉన్న జిల్లా అధికారుల పాత్ర కూడా నామమాత్రంగా ఉందనే ప్రచారం ఉంది. కలెక్టర్ ప్రసంగించే సమయంలో అక్కడ ఉన్న జేసీ వచ్చి ప్రజాప్రతినిధులను కలిసి అక్కడ జరిగే కార్యక్రమాలు వివరించాలి. జెండా వందనం, తర్వాత ప్రసంగం అనంతరం కార్యక్రమాలు చెప్పడంతో పాటు ప్రజాప్రతినిధులు ఏ కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా భాగస్వామ్యమవుతారనేదీ వారికి వివరిస్తే బాగుండేదని జిల్లా అధికారుల్లో చర్చ సాగుతోంది. ఈ తరహా కార్యక్రమాల నిర్వహణకు జిల్లా అధికారుల మధ్య పని విభజన జరిగిందా? లేదా? అనేదీ చూడాలి. అక్కడ జరిగే కార్యక్రమాలు ఒకెత్తయితే వచ్చిన ప్రజాప్రతినిధులను రిసీవ్ చేసుకుని వారికి తగిన ఏర్పాట్లు, సమన్వయం చేయాల్సిన బాధ్యత జాయింట్ కలెక్టర్ నిర్వహించాలి. ఆయన ఆ పాత్రలోనే లేరంటున్నారు. కలెక్టర్ ప్రసంగించే సమయంలో జేసీ కూడా వేదికపై అతిథిలాగే కూర్చున్నారు. ఎస్పీ పాత్ర ▶ 2లో

మార్కాపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం..

సమస్యల సృష్టి కేంద్రం

- కాసుల కోసం అధికారుల కక్కుర్తి.?
- తీవ్ర ఇబ్బందుల్లో భూముల కొనుగోలుదారులు.!



సర్వే నెంబరు 443/1లో 3600 చ.గ స్థలం ఇదే..

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రభుత్వ అధికారులు... ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలి... కానీ కొందరు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. మార్కాపురం 'సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం'లో అదే జరుగుతోంది. రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సమస్యల సృష్టి కేంద్రంగా అక్కడి అధికారులు మార్చేశారు. కాసుల కక్కుర్తో... లేక ఇతర ఒత్తిడో తెలియదు కానీ... అధికారుల తప్పుడు పనులకు భూముల కొనుగోలు దారులు మాత్రం తీవ్ర ఇబ్బందుల్లో ఇరుక్కున్నారు.!

మార్కాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అనేక రకాల తప్పులు జరిగిపోతున్నాయి. ఇదేమని ప్రశ్నించే వారు లేకపోవడంతో తప్పు మీద తప్పు జరిగిపోతోంది. ఆ శాఖ ఉన్నతాధికారులు సైతం రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగే తప్పులు 'మామూలే' కదా అని వదిలేస్తున్నారు. దీని ఫలితంగా భూములు కొనుగోలు చేసిన ఎందరో ఇక్కట్లకు గురవుతున్నారు. కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థికంగా నష్టపోతున్నారు. అక్కడక్కడా గొడవలు కూడా జరుగుతున్నాయి.

మార్కాపురం పట్టణ పరిధిలోని తర్లుపాడు రోడ్డులో పట్టుపరిశ్రమ శాఖ కార్యాలయం వద్ద సర్వే నెంబరు 443/1లో 3600 చ.గ భూమి పెరివేముల అల్లూరయ్య పేరుతో ఉంది. ఆ భూమిని తన సోదరి దండూరి అల్లూరమ్మకు గిఫ్ట్‌గా డాక్యుమెంట్ నెంబర్ 525/1999 పేరుతో రిజిస్ట్రేషన్ చేశాడు. ఆ ప్రాంతం ప్రస్తుతం నివాసప్రాంతంగా మారింది. దీంతో పాటే అక్కడి స్థలాల విలువ పెరిగింది. అల్లూరయ్య తన సోదరి పేరుతో ఉన్న 3600 చ.గ స్థలానికి సంబంధించిన గిఫ్ట్ రిజిస్ట్రేషన్‌ను 2006లో రద్దు చేసుకున్నారు. ఇదంతా అల్లూరమ్మ అంగీకారంతో జరిగింది. తిరిగి అల్లూరయ్య రిజిస్ట్రేషన్ నెంబరు 3641/2006తో పెరివేముల అల్లూరయ్య ఆ స్థలంపై పూర్తి హక్కులు పొందారు. ఆ తరువాత అల్లూరయ్య ఆ స్థలాన్ని జలసూత్రం శ్రీనివాసులుకు అమ్మడం జరిగింది. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబరు 4487/2007తో జలసూత్రం శ్రీనివాసులు ఆ భూమిని సొంతం చేసుకున్నాడు. జలసూత్రం శ్రీనివాసులు ఆ భూమిని అమ్మకం చేపట్టాడు. నాగారపు గాలెయ్య, షేక్ ఖాశిం, భీమనపాటి అచ్యుత రామిరెడ్డి, దండు పార్వతి, దండు అల్లూరి సీతారామరాజులతో పాటు మరి కొందరు సర్వే నెంబరు 443/1లోని 3600 చ.గ స్థలాన్ని తమకు అవసరాలకు తగినంతగా కొనుగోలు చేశారు. వారిలో మరి కొందరు ఆర్థిక అవసరాలు కావచ్చు... లాభం వస్తుందని కావచ్చు... ఇంకొందరికి అమ్ముకోవడం జరిగింది. అమ్మకాలు చేపట్టిన ప్రతిసారి మార్కాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌లు చేసుకోవడం జరిగింది.

దండూరి అల్లూరమ్మకు ఆ స్థలం ▶ 2లో

పోలీసుల తీరే కారణమా?

- చోరీ కేసులో అనుమానితుడు ఆత్మహత్య
- ఎస్ఐ, కానిస్టేబుల్ కొట్టారని ఆరోపణలు

ప్రజాశక్తి-అర్ధవీడు, మార్కాపురం



లక్ష్మయ్య (ఫైల్)

చోరీ కేసులో అనుమానితుడిగా ఉన్న వ్యక్తి వాస్‌మాల్ తాగి గురువారం ఆత్మహత్యకు యత్నించగా..శుక్రవారం మృతిచెందాడు. పోలీసులు కొట్టడం వల్లే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు.

ఈ నెల 22న అర్ధవీడు మండలంలోని కాకర్ల గ్రామంలోని ఓ ఇంటిలో బంగారం, నగదు చోరీకి గురైంది. ఈ మేరకు బాధితుల నుంచి అందిన ఫిర్యాదుతో ఎస్ఐ వెంకటేశ్వరనాయక్ కేసు నమోదు చేశారు. అనంతరం అనుమానితుడిగా ఉన్న అదే గ్రామానికి చెందిన మండ్ల లక్ష్మయ్యను స్టేషన్‌కు పిలిపించి.. తమదైన శైలిలో విచారించి.. వదిలేశారు. శుక్రవారం మళ్లీ విచారణకు రావాలని చెప్పారు. తన భార్యతో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన అనుమానితుడు మండ్ల లక్ష్మయ్య వాస్మాయిల్ తాగాడు. ఎస్ఐ, కానిస్టేబుల్ మొదటి రోజు విచారణలో తనను తీవ్రంగా కొట్టారని.. మళ్లీ విచారణకు రావాలని పిలిపించడంతో వాస్‌మాల్ తాగానని మండ్ల లక్ష్మయ్య చెప్పిన వీడియో గురువారం వైరల్ అయ్యింది. మార్కాపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మయ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలిస్తుండగా శుక్రవారం మార్గమధ్యలో మృతిచెందాడు. దీనిపై ఎస్ఐ వెంకటేశ్వర్‌నాయక్‌ను మీడియా వివరణ కోరగా అనుమానితులను విచారించిన మాట వాస్తవమే గానీ.. వారిని కొట్టడం మాత్రం అవాస్తవమని చెప్పారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్ ఆదేశాల మేరకు దిశా డిఎస్పీ ఏ.పల్లపురాజు, సీఐ రాజేష్ కుమార్ ఈ ఘటనపై అర్ధవీడు పోలీస్‌స్టేషన్‌లో విచారణ చేపట్టారు.

జిల్లా అధికారుల్లో అంతర్మథనం

(మొదటిపేజీ తరువాయి)

కూడా ఇదే తీరున కనిపించింది. పైన అతిథి పాత్రలో అధికారులుంటే టెంటు కింద మనం ప్రేక్షకుల్లాగా కూర్చోవాలా? అనే చర్చ నేతల్లో మొదలైంది. ఇదే చివరికి అక్కడ నుంచి వెళ్లిపోవడానికి కారణమైంది. ఈ తప్పిదానికి జేసీ క్రియాశీలక పాత్ర పోషించకపోవడం ఒక కారణం. కలెక్టర్ కూడా సరైన గైడెన్సు ఇవ్వకపోవడం కూడా మరో తప్పిదంగా భావిస్తున్నారు. జేసీపై కొందరు జిల్లా అధికారులు కూడా గుర్రుగా ఉన్నారు. ఆయన ఏకపక్ష ధోరణి వల్లే ఇలా జరిగిందని పాలకపక్ష నేతలకు వివరించారు కూడా.. ఉత్తమ అధికారుల ఎంపికలోనూ తప్పిదాలు జరిగాయని చర్చ సాగుతోంది. ఇక కార్యక్రమం జరిగిన తీరు చూస్తే ప్రోటోకాల్ పేరుతో ఎస్పీ పాత్ర బలంగా ఉందని చెబుతున్నారు. ఎస్పీ చెప్పినట్లు అక్కడ కార్యక్రమాలు నడవటం వల్ల కూడా ప్రజాప్రతినిధుల పాత్ర లేకుండా చేశారని సమాచారం. ఎవరిపాత్ర వాళ్లు పోషించినా పాలనా వ్యవస్థలో సమన్వయం చాలా కీలకం. మీడియాతోనూ సమన్వయం కొరవడింది. ఏం చేయాలో తర్జనభర్జన పడుతున్నారు. వివరణ ఇచ్చుకునేందుకు రాత్రి గణతంత్ర దినోత్సవం జరిగిన రోజు రాత్రి నుంచే ఎంపీ మాగుంటకు, మాజీ మంత్రి బాలినేనికి, ఇతర నేతలకు అధికారులు ఫోన్లు చేస్తున్నారు. అయితే నేతలు మాత్రం సానుకూలంగా స్పందించలేదు. అధికారులు వ్యవహరించిన తీరుపై అసంతృప్తితోనే ఉన్నారు.

'కేంద్రం' నమ్మకద్రోహం

(మొదటిపేజీ తరువాయి)

హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ 11 కేంద్ర విశ్వవిద్యాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు సాధించే వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ కేంద్రం మెడలు వంచైనా విభజన హామీలు సాధించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఎల్.రాజశేఖర్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు, సిపిఎం ప్రకాశం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ, సిపిఐ(ఎంఎల్) నాయకురాలు పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి రమాదేవి, గిరిజన సంఘం నాయకులు శ్రీరామ శ్రీనివాసరావు, పివైఎల్ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి రమేష్ ప్రసంగించారు. బస్సు యాత్రలో విద్యార్థి, యువజన, వామపక్షాలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమస్యల సృష్టి కేంద్రం..

(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి హక్కులు లేకపోయినా... తనకు సంతానం లేని కారణంగా... దత్తు తీసుకున్న ఓ బాలుడి పేరుతో 16 ఏళ్ల క్రితం గిఫ్ట్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో గిఫ్ట్‌గా రిజిస్ట్రేషన్ తాజాగా 2023 జనవరి 20వ తేదీన జరిగింది. అల్లూరమ్మది బోగస్ అని తెలిసీ అధికారులు ఈ విధంగా చేయడం సమస్యలను సృష్టిస్తోంది. ఏదో రకంగా అక్రమంగా డబ్బు సంపాదన కోసం రిజిస్ట్రేషన్ అధికారులు పెండింగ్ రిజిస్ట్రేషన్ పి/10 పేరుతో ఇటీవల ఈ ఏడాది జనవరి 20వ తేదీ చేయడం జరిగింది. దీంతో ముందుగా కొనుగోలు చేసిన వారంతా ఇబ్బందులకు గురవుతున్నారు. ఎలాంటి హక్కులు లేకపోయినా... అడ్డగోలుగా వ్యవహరించిన అధికారుల తీరుతో కొనుగోలు దారుల్లో ఆందోళన మొదలైంది.

ఇదే భూమి విషయమై దండూరి అల్లూరమ్మ 2008లో కోర్టును ఆశ్రయించింది. అప్పటికే గిఫ్ట్ రిజిస్ట్రేషన్‌ను అల్లూరమ్మ స్వయముగా రద్దు చేసుకుంది. కోర్టు విచారణలో తాను రద్దు చేసుకున్నట్లు, ఆ భూమికి తనకు ఎలాంటి సంబంధం లేదని అల్లూరమ్మ స్వయంగా అంగీకరించడంతో అల్లూరమ్మ దాఖలు చేసిన పిటీషన్‌ను కొట్టివేయడం జరిగింది. కోర్టు తీర్పును సైతం ఇక్కడి రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు పెడచెవిన పెట్టి పెండింగ్ రిజిస్ట్రేషన్ పేరుతో చేశారు. ఈ విధంగా కొనుగోలు దారులను ఇబ్బందులకు గురి చేసే విధంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధిత కొనుగోలు దారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : బాలినేని

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఒంగోలు కార్పొరేషన్ 42వ డివిజన్ పేర్నమిట్ట పరిధిలోని శాంతినగర్‌లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్ బాబు ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పేర్నమిట్టకు యూనివర్శిటీని తీసుకొచ్చినట్లు తెలిపారు. గ్రామంలో రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు, 40వ డివిజన్ కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ, వైసిపి నాయకులు నూకతోటి ఈశ్వరరావు, ఎంపిపి విజయ, జడ్‌పిటిసి దుంపా రమణమ్మ, వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచురెడ్డి, సంతనూతలపాడు సొసైటీ చైర్మన్ దుంపా యలమందరెడ్డి, 41 డివిజన్ కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్ డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, పేర్నమిట్ట సొసైటీ చైర్మన్ కె.చెంచురామిరెడ్డి, వైసిపి నాయకుడు విజయభరత్ రెడ్డి, తహశీల్దారు శీలం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలినేని

స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి- కొత్తపట్నం

స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. కల్పన కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం పి.నాగ మల్లేశ్వరి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్ల సమస్య పరిష్కరించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేల ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. స్కీంమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. పై సమస్యలు పరిష్కారం కోసం ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించన్నుట్లు తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి ఎస్. సోమిరెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ వర్కర్లు, ఆటో కార్మికులు, వెలుగు కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకాయమ్మ, ఉష, సీత, ధనలక్ష్మి, నవీన్, శ్రీను, సుజాత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. కల్పన

ఘనంగా ఎలక్ట్రీషియన్ డే

ప్రజాశక్తి -మేదరమెట్ల

మేదరమెట్ల గ్రామంలో ఎలక్ట్రీషియన్ ప్రయివేటు కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు వద్ద ఎలక్ట్రిషన్స్ డేను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఎలక్ట్రీషియన్ సాతులూరి భవన్నారాయణ జండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయివేటు ఎలక్ట్రీషియన్లకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాల వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు ప్రసాద్, ఉపాధ్యక్షుడు షేక్ వలి, జనరల్ సెక్రెటరీ నూకతోటి సుబ్బారావు, విద్యుత్ కార్మికులు పేరయ్య, కొరిశపాడు రెడ్డి, బాబు, చిన్న తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎలక్ట్రీషియన్లు

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి : ఝాన్సీ

ప్రజాశక్తి- మద్దిపాడు

జగనన్న కాలనీ లేఅవుట్లలో గృహ నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఝాన్సీ తెలిపారు. హౌసింగ్ డే సందర్భంగా మండల పరిధిలోని నేలటూరు గ్రామంలోని జగనన్న కాలనీ లేఅవుట్‌ను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఝాన్సీరాణి మాట్లాడుతూ లబ్ధిదారులు గృహ నిర్మాణాలు పూర్తి చేసుకొనేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ పి. శ్రీనివాసప్రసాద్, ఎఇ హేమలత, ఎఒ సుబ్బారావు, గ్రామ సరపంచి మహాలక్ష్మమ్మ, ఎపిఎం నరేంద్ర కుమార్ పాల్గొన్నారు.



గృహ నిర్మాలను పరిశీలిస్తున్న అధికారులు



శంకుస్థాపనలో ఎమ్మెల్యే సుధాకర్‌బాబు

కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

ప్రజాశక్తి -మద్దిపాడు

మండల పరిధిలోని బూరేపల్లి కాలనీ రూ.40 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సైడు కాలువలు, కల్వర్టుల నిర్మాణానికి ఎమ్మెల్యే సుధాకర్‌బాబు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో అన్నంగి గ్రామ మాజీ సర్పంచులు ఆర్‌వి. రమేష్, వెంకటాద్రి, గ్రామ నాయకుడు తేళ్ల పుల్లారావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెడీమేడ్ వస్త్ర దుకాణం యజమానికి

రూ.7లక్షలు టోకరా..!

- క్యూ ఆర్ కోడ్ మార్ఫింగ్‌తో నిధులు వేరే ఖాతాకు మళ్లింపు
- నిందితుడిపై కేసు నమోదు

ప్రజాశక్తి-టంగుటూరు

రెడీమెడ్ వస్త్ర దుకాణంలోని ఫోన్‌పే స్కానర్ కోడ్‌ను మార్ఫింగ్ చేసి రూ.7లక్షలకుపైగా సైబర్ నేరానికి పాల్పడిన ఘటన ఆలస్యం వెలుగు చూసింది. ఆన్‌లైన్ చెల్లింపులలో రూ.7 లక్షల మేర అక్రమాలు జరిగినట్లు టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అయితే షాపు యజమాని రూ.13 లక్షలకు పైగా నిధులు గోల్ మాల్ జరిగినట్లు చెబుతున్నాడు. వివరాల్లో కెళితే.. టంగుటూరు ట్రంకురోడ్డులోని బే సైడ్ కాంప్లెక్స్‌లో ఫేస్ బుక్ మెన్స్ వేర్ పేరుతో తుల్లిబిల్లి ఆదిలక్ష్మి రెడీమేడ్ దుకాణం నిర్వహిస్తుంది. ఈ షాపులో మండల పరిధిలోని కాకుటూరువారిపాలెం గ్రామానికి చెందిన శ్రీపతి విజయ్ బాబు గత కొంతకాలంగా గుమస్తాగా పనిచేస్తున్నాడు. దుకాణం యజమాని షాపులో ఫోన్‌పే స్కానర్‌ను ఏర్పాటు చేశాడు. వ్యాపారంలో ప్రతిరోజూ వినియోగదారులు చెల్లించే నగదులో గుమస్తా విజయ్ బాబు స్నేహితురాలి ఖాతాకు 90 శాతం, కేవలం 10 శాతం నగదు షాపు యజమాని ఖాతాకు చేరేలా గుమస్తా విజయ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాడు. దాదాపు సంవత్సరం పాటు ఈ విధంగా లావాదేవిలు జరిగాయి. గుమస్తా విజయ్ స్నేహితురాలి ఖాతాకు రూ.9.69 లక్షలు, అప్పుల రూపంలో విజయ్ వసూలు చేసిన మరో రూ.3.5 లక్షలు మొత్తం మీద రూ.10 లక్షలకు పైగా విజయ్ అక్రమాలకు పాల్పడినట్లు దుకాణం యజమాని చెబుతున్నాడు. షాపులో అక్రమాలు జరుగుతున్నట్లు ఆలస్యంగా గుర్తించిన యజమాని గుమస్తా శ్రీపతి విజయ్‌బాబును మందలించి పని నుంచి తొలగించాడు. అనంతరం విజయ్ అక్రమాలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సిఐ

ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎస్‌పి మలికగర్గ్ ఆదేశాల మేరకు సైబర్ నేరాలకు పాల్పడిన శ్రీపతి విజయ్ బాబు పై టంగుటూరు పోలీస్ స్టేషన్ లో కసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ రంగనాథ్ మాట్లాడుతూ వస్త్ర దుకాణంలోని ఫోన్ పే నెంబర్, క్యూ ఆర్ కోడ్ వివరాలు, బ్యాంకు ఖాతా స్టేట్ మెంట్ తదితర వివరాలపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. అందుకు మరో 20 రోజుల సమయం పడుతుందని తెలిపారు. తమకు లభించిన ఆధారాలు వచ్చిన తర్వాత పరిశీలించి నిందితుడిపై చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు.

ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకొని..

- యువకుడు మృతి
- ఇద్దరికి గాయాలు



గాయపడిన వంశీ



మృతిచెందిన ప్రభు

ప్రజాశక్తి- అద్దంకి

ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో యువకుడు అక్కడికక్కడే మతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని కలవకూరు రోడ్డులో బట్టీల వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మార్టూరు మండలం వరపర్ల గ్రామానికి చెందిన తన్నీరు ప్రభు (24) మృతి చెందాడు. తన్నీరు వంశీ, మనోహర్ అనే వారు గాయపడ్డారు. ప్రభు, వంశీ, మనోహర్ స్నేహితులు, ముగ్గురు కలిసి వ్యక్తిగత పనులు నిమిత్తం బైకుపై అద్దంకికి వచ్చారు. పనులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. క్షతగాత్రులను 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్వగ్రామానికి కూలీల మృతదేహాలు

- కన్నీరు మున్నీరుగా విలపించిన బంధువులు
- నివాళులర్పించిన ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - పంగులూరు.

మండల పరిధిలోని జాగర్లమూడివారిపాలెం గ్రామానికి చెందిన కూలీలు మిరపకాయల కోతకు వెళ్లి తిరిగి వస్తుండగా ఆటో బోల్తాకొట్టిన ఘటనలో నంబూరి రంగమ్మ అనే వృద్ధురాలు గురువారం మృతిచెందిన విషయం తెలిసిందే. 21 మంది గాయపడగా అందులో పొన్నూరు రామతీర్థం అనే మహిళ ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతూ అర్ధరాత్రి సమయంలో మృతిచెందింది. దీంతో ప్రమాదంలో మొత్తం ఇద్దరు మృతిచెందారు. పోస్టు మార్టం అనంతరం మృతదేహాలను ఒంగోలు నుంచి శుక్రవారం జాగర్లమూడి వారి పాలెం తీసుకొచ్చారు. కుటుంబ సభ్యులు మృతదేహాలను చూసి బోరున విలపించారు. సిపిఎం జిల్లా నాయకుడు రాయని వినోద్ బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తల్లపనేనిరామారావు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మోంద్రు ఆంజనేయులు, జాగర్లమూడి వారి పాలెం మాజీ ఉప సర్పంచి జాగర్లమూడి నాగేశ్వరరావు, వైసిపి గ్రామ నాయకులు జాగర్లమూడి శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు ,కేతినేని శ్రీనివాసరావు, జాగర్లమూడి వారి పాలెం పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు యలమందరావు, సింగరకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ జువి రాము తదితరులు మహిళా కూలీల మతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.



మృతదేహం వద్ద విలపిస్తున్న బంధువులు



క్షతగాత్రులను పరామర్శిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయుకులు

మృతుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

అద్దంకి : పంగులూరు మండలం జాగర్లమూడి పాలెం గ్రామం వద్ద ఆటో బోల్తా కొట్టిన ఘటనలో ఇద్దరు వ్యవసాయ కూలీలు చెందగా, 20 మంది గాయపడిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.10 లక్షలు, క్షతగాత్రులకు ఒక్కొక్కరికీ రూ.2 లక్షల వంతున ఎక్‌గ్రేషియా ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షుడు మోంద్రు ఆంజనేయులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న కూలీలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లుతో కలిసి శుక్రవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మోంద్రు ఆంజనేయులు రెక్క ఆడితే గాని డొక్కాడని నిరుపేద వ్యవసాయ కూలీల కుటుంబాలకి రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అద్దంకి ప్రాంతంలో వ్యవసాయ పనులు లేకపోవడతో కూలీలు వలసలు వెళ్లి ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయటం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేపట్టి కూలీలకి ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొమరగిరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-వేటపాలెం

కుటుంబ కలహాల నేపథ్యంలో ఉరేసుకొని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలోని రామన్నపేటలో శుక్రవారం చేసు కుంది. స్థానికుల కథనం ప్రకారం... రామన్నపేటకు చెందిన నీలకంఠ చిరంజీవి (27) ఏడాది క్రితం వివాహమైంది. ఇటీవల భార్యభర్తలు తరచూ గొడవ పడుతున్నారు. ఈ నేపథ్యంలో చిరంజీవి తన ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వేటపాలెం ఎస్ఐ జి.సురేష్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నాడు.



మృతిచెందిన వెంకట రమణమ్మ

గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-కొండపి

గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ఓ వృద్ధురాలు మృతి చెందింది. ఈ ఘటన మండల పరిధిలోని వెన్నూరు-చోడవరం గ్రామాల మధ్య చోటు శుక్రవారం చేసుకుంది. ఎస్ఐ కె.రామకృష్ణ కథనం ప్రకారం.. వెన్నూరు గ్రామానికి చెందిన రావుళపల్లి వెంకట రవణమ్మ(62)అనే వృద్ధురాలు గేదెలను మేత కోసం పొలం తోలుకెళ్లింది. రహదారి ప్రక్కన గేదెలను మేపుకుంటున్న సమయంలో టంగుటూరు నుంచి కొండపి వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో ఆమె అక్కడకక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతురాలి మనవడు సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.



మద్యం విక్రేత అరెస్టు

ప్రజాశక్తి- చెరుకుపల్లి

చెరుకుపల్లి గ్రామానికి చెందిన కూరపాటి నోవాబాబు మద్యం అమ్ముతుండగా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు నగరం సెబ్ సిఐ దేవర శ్రీనివాస్ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసకున్నట్లు సిఐ తెలిపారు. నోవాబు చెరుకుపల్లి గ్రామ సచివాలయంలో వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అపార్టుమెంట్ పైనుంచి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పర్చూరు

ప్రమాద వశాత్తు అపార్ట్ మెంట్ పై నుంచి పడిన ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. పర్చూరు మండలం నూతలపాడుల గ్రామానికి చెందిన ఆకుల జస్వంత్ (37) అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. వారి కుటుంబ హైదరాబాదులో నివాసం ఉటుంది. సెలవుపై నాలుగు రోజుల క్రితమే జస్వంత్ హైదరాబాదుకు వచ్చాడు. అపార్టుమెంట్‌పై తన కుమారుడుతో ఆటుకుంటున్న సమయంలో ప్రమాద వశాత్తు కిందకు పడిపోయాడు. తలకు బలమైన గాయం కావడంతో అక్కడిక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని శుక్రవారం నూతలపాడు స్వగ్రామానికి తీసుకొచ్చారు.మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.

గంజాయిని విక్రయిస్తే కఠిన చర్యలు

బాపట్ల ఎస్‌పి వకుల్ జిందాల్



మాట్లాడుతున్న ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

గంజాయి, మత్తు పదార్థాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాపట్ల ఎస్‌పి వకుల్ జిందాల్ పోలీసుఅధికారులను ఆదేశించారు. ఎస్‌పి క్యాంప్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి స్పందన ఫిర్యాదులు, గ్రేవ్ కేసులు, పోక్సో కేసులు, చీటింగ్ కేసులు, మహిళలు, పిల్లల మిస్సింగ్ కేసులు, రౌడీ షీటర్లకు సంబంధించిన కేసులు, రోడ్డు ప్రమాదాలు, తీవ్ర నేరాలు జరగడానికి అవకాశం ఉన్న కేసులు, సర్కిల్ క్రైమ్ పార్టీల పనితీరు గురించి సమీక్షించారు. పోలీసులు అధికారులకు పలు సూచనలు చేశారు. దొంగతనం కేసులను చేధించడానికి జిల్లాలోని ప్రతి సర్కిల్ పరిధిలో నియమించిన క్రైమ్ పార్టీల పనితీరుపై సమీక్షించారు. దొంగతనాలు, దారి దోపిడీ, చైన్ స్నాచింగ్ ఇతర ప్రాపర్టీ నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దష్టి సారించి, వారి కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలన్నారు. ఇతర సర్కిల్ క్రైమ్ పార్టీల సహకారంతో నేరస్తుల సమాచారం సేకరించి కేసులను చేధించాలన్నారు. ఎక్కువగా నేరాలు జరుగుతున్న ప్రదేశాలలో రాత్రి, పగలు గస్తీలు పెంచాలన్నారు. రాత్రివేళ వాహనాలకు సైరన్ వేస్తూ గస్తీ నిర్వహించాలన్నారు. షాపులు, దాబాలు, బడ్డీ కొట్లు, ఇతర వ్యాపార సముదాయాలను నిర్దిష్ట సమయానికి మూసించాలన్నారు. రాత్రివేళ ఎవరైనా అనుమానంగా తిరుగుతూ ఉంటే వారిని విచారించి, ఫింగర్ ప్రింట్ డివైజర్ ద్వారా వేలిముద్రలను సేకరించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రధాన కూడళ్లలో, ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సిసి కెమెరాలు, వాటి ఉపయోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపార, నివాస, వాణిజ్య ప్రదేశాలలో ప్రజలు స్వతహాగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువకులు బానిసలై తమ విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని తెలిపారు. కాలేజీలు, పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై, విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోకి గంజాయి సరఫరా చేయాలంటేనే భయపడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి.మధుసూదనరావు వివిధ కేసుల దర్యాప్తులో పోలీస్ అధికారులకు ఉన్న సందేహాలను నివతి చేసి పలుసలహాలు, సూచనలు చేశారు. జిల్లాలో నేర ఛేదనలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని, విచారణ దశలో ఉన్న కేసులలో వేగవంతంగా విచారణ జరిపి కేసుల సంఖ్యను తగ్గించిన పోలీసు అధికారులు, పోక్సో హత్య కేసులలోని నిందితులకు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు మానిటరింగ్ సిబ్బందిని ఎస్‌పి అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్‌పి పి.మహేష్, బాపట్ల అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.చారుమతి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిహెచ్.పద్మ , డిసిఆర్‌బి డిఎస్‌పి జి. లక్ష్మయ్య , బాపట్ల, చీరాల, రేపల్లె సబ్ డివిజనల్ పరిధిలోని పోలీసులు అధికారులు ఎ.శ్రీనివాసరావు, పి.శ్రీకాంత్,టి.మురళీకష్ణ, ఎఆర్‌డిఎస్‌పి ప్రేమ్ కుమార్ , ఎస్,ఎస్‌టి సెల్ డిఎస్‌పి రమణ , జిల్లా పోలీస్ అధికారులు, డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నాయకులు


రచయిత కొర్రపాటికి నివాళి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

కవి, రచయిత కొర్రపాటి గంగాధరరావు 37వ జయంతి సాహితీ భారతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు ప్రజా కవి, వైద్య విద్వాన్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాపట్ల సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ గంగాధరరావు ఓవైపు వైద్య వత్తి కొనసాగిస్తూనే మరోవైపు నిరంతర సాహిత్య సజన చేసినట్లు తెలిపారు. అదేవిధంగా యధా ప్రజా తథా రాజా ,విషకుంభాలు,కమల, పూల దోసిళ్లు, ఆరని పారాణి వంటి అభ్యుదయ భావజాలంతో సమాజ సంస్కరణే ధ్యేయంగా 130 పైచిలుకు నాటకాలు రచించినట్లు తెలిపారు. ఇద్దరు మిత్రులు, మాయని మమత ,సినిమాలకు రచన కూడా చేశారని ,నాటకాలే కాక లంబాడోళ్ళ రామదాసు, బోధిశ్రీ ,స్వర్ణసీమ ,శాంతి తోరణం వంటి నవలలు రచించినట్లు తెలిపారు. కళావని, కళాభారతి ,బాపట్ల ఫిలిం క్లబ్ వంటి సంస్థలు స్థాపించి నాటక రంగానికి ఎనలేని సేవలు అందించినట్లు తెలిపారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ గంగాధరరావు స్త్రీ పాత్రలు ఎంతో ఆదర్శవంతంగా ఉంటాయన్నారు. ఓ వైపు అభ్యుదయ భావాలను అనుసరిస్తూ మన సభ్యత సంస్కృతి పట్ల గంగాధరావు ఎనలేని గౌరవాన్ని కలిగి ఉన్నట్లు తెలిపారు. అందుకు కమల, నిర్మల ,ఆరని పారాణి, పూల దోసిళ్ళు నాటకాలలోని స్త్రీ పాత్రలే తార్కాణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మర్రి మల్యాద్రి రావు ,ఎన్.కష్ణ ,ఎం.జాకబ్ , కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, రెంటాల మురళీ రాధాకష్ణమూర్తి ,అవ్వారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాజీ సర్పంచి గోపాలకృష్ణమూర్తి మృతి

చిన్నగంజాం : మండల పరిధిలోని చింతగుంపల్లె మాజీ సర్పంచి కొండ్రగుంట గోపాలకష్ణ మూర్తి అకాల మతి పట్ల టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చింతగుంపల్లె గ్రామ అభివద్ధి, టిడిపి బలోపేతానికి అహర్నిశలు కష చేసిన మాజీ సర్పంచి కొండ్రగుంట గోపాల కష్ణమూర్తి గురువారం రాత్రి మతి చెందారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యశాలలో చికిత్స పొందుతూ మతి చెందారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు, టిడిపి తీరనిలోటని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శుక్రవారం గోపాల కృష్ణమూర్తి అంత్యక్రియలు నిర్వహించారు.


గోపాలకష్ణమూర్తి (ఫైల్)

టిడిపి బీసీ సెల్ రాష్ట్రకమిటీ సభ్యుడిగా డోలా

భట్టిప్రోలు : మండల పరిధిలోని ఐలవరం గ్రామానికి చెందిన డోలా శివకుమార్ టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శివకుమార్ తన నియమాకానికి కృషి చేసిన మాజీమంత్రి ,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబుకు కతజ్ఞతలు తెలిపారు. శివకుమార్‌ను టిడిపి మాచర్ల నాగరాజు, దీపాల ప్రసాద్, వమనపల్లి కోటేశ్వరరావు, పంచుమర్తి శంకరరావు, అనగాని ఏడుకొండలు అభినందించారు.




కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

క్రీడలతో మానసిక ఉల్లాసం

వేటపాలెం : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని విద్యా విద్యాసంస్థల చైర్మన్ నేరెళ్ల ప్రకాశరావు తెలిపారు. మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం విద్యా హైస్కూల్‌లో అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ప్రకాశరావు క్రీడాకారులను పరి చయం చేసుకున్నారు. రెండు రోజుల క్రీడలు జరగనునన్నట్లు ఆయన తెలిపారు. తొలుత క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఎన్‌పిఆర్ స్కూల్ క్రికెట్ పోటీల్లో రన్నర్స్‌గా, కబడ్డీ సీనియర్స్ బాలుర విభాగంలో విజేతగా నిలిచింది. కబడ్డీ జూనియర్స్ విభాగంలో ఎంజెఆర్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విజేతగా నిలిచింది. ఖోఖో సబ్ జూనియర్ బాలుర విభాగం పోటీల్లో ఎంజెఆర్ పాఠశాల విజేతగా నిలిచింది. శనివారం బాలికల విభాగంలో అన్ని క్రీడల్లో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ రాధాకుమారి తెలిపారు.

యువకులకు క్రీడా నైపుణ్యం అవసరం

ప్రజాశక్తి - చీరాల

యువకులకు క్రీడా నైపుణ్యం ఎంతో అవసరమని షటిల్ బ్యాడ్ ఒటన్ టోర్నమెంట్ నిర్వాహకులు కిరణ్ కుమార్, షాహిద్ తెలిపారు. స్థానిక రోటరీ ఇండోర్ స్టేడియంలో కిరణ్ మరియు షాహిద్ ఆధ్వర్యంలో చీరాల నియోజకవర్గ స్థాయిలో ఇన్విటేషన్ టీమ్స్ లతో నాన్ మెడలిస్ట్ మెన్ డబుల్స్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ శుక్రవారం నిర్వహించారు. ఈ టోర్నీలో మొత్తం 22 జట్లు పాల్గొన్నాయి. తొలుత రౌండ్ లీగ్, ఫైనల్ వరకు నాకౌట్ పద్ధతిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో చిలకలూరిపేట కు చెందిన ఖాదర్ మస్తాన్, హర్ష జట్టు మొదటి స్థానంలో నిలిచి రూ.4 వేల నగదు బహుమతిని సాధించారు. చీరాలకు చెందిన హేమంత్, ఆకాష్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి రూ.3 వేలు, చీరాలకు చెందిన కోటా తేజ రాజ్, షారిక జట్టు తృతీయ స్థానంలో నిలిచి రూ.2 వేలు, మార్టూరుకు చెందిన బాజి, నజీర్ జట్టు నాలుగో స్థానంలో నిలిచి రూ.1,000 నగదు బహుమతిని మెమెంటో లను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ కబీర్, కారంచేడుకు చెందిన కిరణ్,ప్రముఖ మోడల్ మరియు టీవి సీరియల్ నటుడు రిషి, టోర్నీ రిఫరీ గాస్పర్, ఆజాద్ , కష్ణా రెడ్డి,దంత వైద్యులు బ్లెస్ అబ్రహం పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న కిరణ్


జమున చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రసాలయ కళా సమితి సభ్యులు

సినీనటి జమునకు నివాళి

ప్రజాశక్తి-రేపల్లె

ప్రముఖ సినీ నటి జమున సంస్మరణ సభ రసాలయ కళాసమితి అధ్యక్షుడు మల్లెల రామచంద్ర రావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రసాలయ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడె గౌరీశంకర్ మాట్లాడుతూ జమున తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషలలో 198 చిత్రాలలో నటించారు. సత్యభామ పాత్రకు మరెవరు సరిలేరు, సరికారు అన్న విధంగా జమున నటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లెల రామచంద్రరావు, శింగం వరప్రసాద్, వై. బుచ్చిరావు, మేకారామ కష్ణ, కొల్లూరు వాసు, మేక మత్యుంజయ రావు, కోడె భవానీశంకర్ పాల్గొన్నారు.

'యువగళం' విజయవంతం కావాలని

టిడిపి నాయకుల ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-రేపల్లె

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయంతం కావాలని కోరుతూ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు నియోజకవర్గ నాయకులు రంగ బొమ్మ సెంటర్‌లోని వినాయకుడి గుడిలో శుక్రవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు జివి. నాగేశ్వరరావు మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ ప్రజా సమస్యలపై, వైసిపి రాక్షస పరిపాలనపై ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు, రాబోయే రోజుల్లో టిడిపి ఆధ్వర్యంలో సుపరిపాలన అందించేందుకు, నిరుద్యోగ యువత, మహిళలు, విద్యార్థులు, పేద ప్రజలకు అండగా నిచేందుకు యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్ర 400 రోజులు నాలుగు వేల కిలోమీటర్లు కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగేశ్వరరావు, తెనాలి క్రాంతి సుమన్, గోగినేని పట్టాభి, రామారావు, యలవర్తి లక్ష్మీ రామకష్ణ వెనిగళ్ల శివ సుబ్రహ్మణ్యం, కమతం శివ, పందరబోయిన గోపి, మల్లికార్జునరావు, దున్న జయప్రద , అంక నాగదేవి తెలియజేశారు.


ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ఎస్‌పికి కైలాశ్ సత్యర్థి అభినందన

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

ఏడేళ్ళ చిన్నారిపై అత్యాచారం చేసి.. హత్య చేసిన ఫోక్సో కేసును స్వీయపర్యవేక్షణ చేసి నిందితునికి మరణశిక్ష పడటంలో కృషి చేసిన జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్, పోలీస్ సిబ్బందిని ప్రముఖ బాలల హక్కుల ఉద్యమకారుడు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాశ్‌సత్యర్థి శుక్రవారం ఫోన్‌లో ప్రత్యేకంగా అభినందించారు.



మైక్ సెట్ బహుకరిస్తున్న దృశ్యం

మైక్ సెట్ బహుకరణ

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి తాలూకా పెన్షనర్ల అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి దివంగత గుంటూరు వీరబ్రహ్మం జ్ఞాపకార్థం వారి కుమారుడు గుంటూరు శేఖర్ బాబు పొదిలి పెన్షనర్ల భవనమునకు సుమారు 20 వేలు విలువ గల మైక్ సెట్ ను రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా బహుకరించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ శేఖర్ బాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఏ వీరారెడ్డి, అధ్యక్షులు ఏ బాదుల్లా, ప్రధాన కార్యదర్శి షేక్ మదార్ వలి, ట్రెజరర్ చిట్టెం శెట్టి సుబ్బారావు, డి శ్రీహరి, జాకబ్, మూసా జానీ, గోవిందయ్య, డివి సుబ్బారావు, మహిళా కార్యదర్శి దుర్గమ్మ, ఇస్మాయిల్, కృపానందం పాల్గొన్నారు.

పంటలు పరిశీలన

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలోని పెదఇర్లపాడులో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలనుజిల్లా వ్యవసాయశాఖాధికారి ఎస్.శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. ఆయన వెంట మండల వ్యవసాయశాఖ అధికారి జి.వెంకటస్వామి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

డీటీ శ్రీనివాసరావుకు అభినందన

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల డిప్యూటీ తహసిల్దార్ బి సత్యసాయి శ్రీనివాసరావును తహసిల్దార్ పిన్నికమధుసూధనరావు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు ఘనంగా సత్కరించారు.సత్యసాయిశ్రీనివాసరావు రిపబ్లిక్‌డే సందర్భంగా ఉత్తమ డిప్యూటీ తహసిల్దార్‌గా ఎంపికయి, జిల్లా కలెక్టర్ ద్వారా ప్రశంశాపత్రం అందుకున్నారు. ఈనేపథ్యంలో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విఆర్‌ఓలు,రెవెన్యూ సిబ్బంది ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో విఆర్‌ఓలు వెంకటేశ్వరరెడ్డి,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సైనికుడికి అభినందన

ప్రజాశక్తి-చీమకుర్తి

24 ఏళ్ళు దేశరక్షణలో విధులు నిర్వహించి,చీమకుర్తి విచ్చేసిన ఆర్మీ ఉద్యోగి మేదరమెట్లశ్రీనివాసరావును పలువురు అభినందించారు.మండలంలోని బూదవాడకు చెందిన మేదరమెట్లశ్రీనివాసరావు గత 24ఏళ్ళుగా ఆర్మీలో పలు పదవులు నిర్వహించారు.శుక్రవారం ఆయన చీమకుర్తిలోని ఏకలవ్యనగర్‌కు విచ్చేశారు.ఈ సంధర్భంగా అతని మిత్రులు పేరంశ్రీనివాసరావు మాట్లాడుతూ దేశభద్రత కోసం తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీనివాసరావు ఉన్నత అధికారుల ప్రశంశలు పొందారని పేర్కొన్నారు.కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ కుంభా శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు పీటర్, కడియం కోటేశ్వరరావు,చీరాలసుబ్బారావు,ఎల్ కోటేశ్వరరావు, రమేష్,కొండలరావు,చిరంజీవి పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-దరిశి

స్థానిక షిర్డి సాయిబాబా వృద్దాశ్రయంలో వృద్ధులకు దరిశికి చెందిన మాదాసి చెంచయ్య వర్ధంతి సందర్భంగా దుప్పట్లు పంపిణి చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భార్య జయమ్మ, కుమార్తె నాగమణి, అల్లుడు లక్ష్మినారాయణ, నాగలక్ష్మి, చంద్రమోహన్, నాగరాజు, మాధవులు పాల్గొన్నారు.

భక్తులకు ఎటువంటి లోటూ రానీయొద్దు

మంత్రి సురేష్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

భక్తులకు ఎటువంటి లోటు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి సురేష్ అన్నారు. శుక్రవారం దోర్నాల పట్టణంలోని బుగ్గరపువారి కల్యాణ మండపంలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సబ్ కలెక్టర్ సేతు మాధవన్ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ గత సంవత్సరం కంటే భక్తులు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సేతు మాధవన్, నేషనల్ హైవే ఈఈ ఇందిర, ఎంపిపి గుమ్మా పద్మజ, జడ్పిటిసి లతాబాయి, సర్పంచ్ చిత్తూరి హారిక, తహశిల్దార్ వేణుగోపాల్, ఎంపిడివో నాసర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సురేష్

దద్దనాలలో 26 గృహాలు ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని గంజివారిపల్లి పంచాయితీ పరిధిలో గల దద్దనాల చుంచు గిరిజన గూడెంలో నిర్మాణం పూరైన 26 గృహాలను శుక్రవారం స్పెయిన్ దేశానికి చెందిన హుహన్ ప్రారంభించారు. స్పెయిన్ దేశానికి చెందిన హుహన్ వారి సహచరులతో కలిసి గతంలో దద్దనాల చెంచు గిరిజన గూడేన్ని సందర్శించారు. వారి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. గిరిజనులు పడుతున్న ఇబ్బందులు కల్లారా చూశారు. చల్లించిపోయిన ఆయన గిరిజనులను ఆదుకోవాలని ముందుకు వచ్చారు. ఆర్డిటీ ఆధ్వర్యంలో స్పెయిన్ దేశానికి చెందిన ఆల్ట్రా మార్తాన్ టీం రన్నింగ్ ద్వారా నిధులు సేకరించిన హుహన్ ఒక్కో పక్కా గృహాన్ని రూ. 4.50 లక్షలు వ్యయంతో అన్ని సౌకర్యాలతో 26 పక్కా గృహాలు నిర్మించారు. చెంచు గిరిజనులు మేళతాళాలతో వెంట రాగా నిర్మించిన గృహాలను హుహన్ ప్రారంభించారు. 26 మంది చెంచు గిరిజనులకు అందజేశారు. ఈ సందర్భంగా గంజివారిపల్లి సర్పంచ్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి మాట్లాడుతూ దద్దనాల చెంచు గూడెంలో మరో 15 మంది చెంచులు పక్కా గృహాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు. వారికి కూడా పక్కా గృహాలు నిర్మించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుహన్, వారి టీం సభ్యులతో పాటు ఆర్డీటి ఏటిఎల్ గిరిజ, గంజివారిపల్లి సర్పంచ్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, ఎస్టీ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గృహాలను ప్రారంభిస్తున్న దృశ్యం

సామాన్యులకు సర్వర్ కష్టాలు

తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న దరఖాస్తుదారులు

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

సామాన్య ప్రజలను సర్వర్ కష్టాలు వెంటాడుతున్నాయి. ప్రభుత్వం పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు పలు ధ్రువీకరణ పత్రాలు అవసరం ఉంది. కుల, ఆదాయ, ఇతర ధృవీకరణ పత్రాల కోసం సచివాలయాల్లో దరఖాస్తు చేసుకున్నా.. సర్వర్ సమస్య కారణంగా సర్టిఫికెట్ల జారీలో తీవ్ర జాప్యం కొనసాగుతోంది. సర్వర్ సరిగా లేకపోవడంతో ధృవీకరణ పత్రాల కోసం సామాన్యులు తహశీల్దార్ కార్యాలయం వద్ద గంటల తరబడి వేచి ఉంటున్నారు. కొందరు నిత్యం తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ప్రస్తుతం జగనన్న చేదోడు పథకం దరఖాస్తుకు సమయం తక్కువగా ఉండటంతో ధృవీకరణ పత్రాలు ఎప్పుడు వస్తాయో అర్థంకాక దరఖాస్తుదారులు వేచిచూస్తున్నారు. చేదోడు పథకానికి ప్రభుత్వం గడువు పెంచాలని, లేకుంటే సర్వర్ పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



తహశీల్దార్ కార్యాలయం వద్ద వేచి ఉన్న మహిళలు

మధ్యాహ్నం నుంచి పనిచేస్తోంది..

ఒంగోలు తహశీల్దార్ మురళి



శుక్రవారం మధ్యాహ్నం వరకు సర్వర్ పనిచేయలేదు. మధ్యాహ్నం నుంచి సర్వర్ పని చేస్తున్నా.. నిదానంగా ఉంది. సమస్యపై ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నాం. సర్వర్ సమస్య త్వరలో పరిష్కారమవుతుంది.

జాగ్రత్తలతో నాణ్యమైన పొగాకు ఉత్పత్తి

రైతులతో బోర్డు అధికారులు

ప్రజాశక్తి-టంగుటూరు

నాణ్యమైన పొగాకు ఉత్పత్తికి రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారానే సాధ్యమవుతుందని టంగుటూరు పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎం నిడమలూరులో బోర్డు అధికారులు, కంపెనీల ప్రతినిధులతో పొగాకు రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామం సమీపంలోని పొగతోటలలోని నాణ్యతను పరిశీలించారు. పొగాకు రెలుపు, మండెలు వేసే సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, క్యూరింగ్ విధానం, మెళకువలు, గ్రేడింగ్ విధానం, పొగాకులో అన్యపదార్థాలు కలవకుండా తదితర విధానాలపై అనేక జాగ్రత్తలను వారు రైతులకు వివరించారు. అంతేకాకుండా పొగాకు సాగులో రసాయన మందులు వాడరాదని, టార్పాలిన్ పట్టలను మాత్రమే వాడాలని చెప్పారు. ఈ ఏడాది కూడా రైతులు తమ బేళ్లను కోల్డ్ స్టోరేజీలలో పెట్టేముందు బోర్డు అధికారులకు తెలియపరచాలన్నారు. అలాగే తుఫానుకు నష్టపోయిన రైతులకు బోర్డు ద్వారా ఇచ్చే వడ్డీ లేని రూ.10వేల రుణం దరఖాస్తుకు ఈనెల 31వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని, అర్హులైన పొగాకు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్ శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో బోర్డు ఎస్ జిఓ జి సునీల్ కుమార్, ఐటిసి, జిపిఐ కంపెనీల ప్రతినిధులు జి వెంకట్రావు, అలీ, ఎం నిడమలూరు పొగాకు రైతులు పాల్గొన్నారు.



క్యూరింగ్ విధానాన్ని పరిశీలిస్తున్న బోర్డు అధికారులు



అవార్డు స్వీకరిస్తున్న డిఇఇ మోహనరావు

మోహనరావుకి అభినందనలు

ఉత్తమ డిఇఇగా అవార్డు స్వీకరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ వపర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎపి సిపిడిసిఎల్) ఉత్తమ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా అవార్డు అందుకున్న రాయపూడి మోహనరావును పలువురు అభినందించారు. గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఉత్తమ డిఈఈగా ఎంపికైన రాయపూడి మోహనరావుకిఎపి సిపిడిసిఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అవార్డును అందజేశారు. రాయపూడి మోహన రావు 2000 జనవరి 11వ తేదీన ఒంగోలు రూరల్ సబ్ డివిజన్‌లో సబ్ ఇంజనీర్ గా విధులలో చేరారు. 2005 లో సబ్ ఇంజనీరు నుండి అసిస్టెంట్ ఇంజనీర్ గా ప్రమోషన్ పొంది సంతనూతలపాడు మండలం అసిస్టెంట్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2005 నుండి 2020 వరకు వివిధ సెక్షన్‌లలో సబ్ ఇంజినీర్‌గా ఉత్తమ సేవలందించి అధికారుల మన్ననలు పొందారు. 2020 ఏప్రిల్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదోన్నతి పొంది ఇప్పటివరకు పని చేస్తున్నారు ఉత్తమ ఏఇగా 2017, 2020లో కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. 2020లో డి-3 సెక్షన్ ఒంగోలులో ఉత్తమ సేవలందించినందుకు ఎపి ట్రాన్స్‌లో ఎనర్జీ సెక్రటరీ నుంచి అవార్డు అందుకున్నారు తనకు అవార్డు రావటానికి సహకరించిన అధికారులకు రాయపాటి మోహనరావు కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డు సాధించిన రాయపాటి మోహనరావును ఎపి సిపిడిసిఎల్ సూపెరింటెండింగ్ ఇంజనీం వెంకట గురు సత్యనారాయణ , ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పాలగిరి శ్రీనివాసులు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్స్ ఇంజనీర్స్‌కి, ఉద్యోగులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.



బహుమతులు అందజేస్తున్న వైద్యులు శ్రీనివాసులు, మానస

వెయిట్ లిఫ్టింగ్ విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు

భారత జాతీయ వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా హాజరైన ఏఆర్ ఏఎస్‌పి అశోక్‌బాబు, ప్రకాశం జిల్లా చీఫ్ కోచ్ రాజ రాజేశ్వరి, ప్రముఖ వైద్యులు డాక్టర్ యు.శ్రీనివాసులు, డాక్టర్ పి.మానస హాజరై.. విజేతలకు బహుమతులు అందజేశారు. వ్యాయామ కళాశాల కోచ్ భక్తధృవుడిని అభినందించారు. కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపల్ స్రవంతి, కె.బిట్రగుంట పిఇటి బి.హెప్సిబా, వ్యాయామ కళాశాల డైరెక్టర్ పవన్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ రాఘవరావు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-దరిశి

జగనన్న ఇళ్ళు లబ్దిదారులు వేగవంతంగా కట్టుకునేవిధంగా పంచాయితీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని తాళ్ళూరు మండల ప్రత్యేక అధికారి ఉపేంద్ర అన్నారు. శుక్రవారం తాళ్ళూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారిణి యువకీర్తి అధ్యక్షతన పంచాయితీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

ఉన్నత విలువలు కలిగిన 'చేదూరి కుటుంబం'

రాష్ట్ర మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

చేదూరి కుటుంబం ఉన్నత విలువలతో కలిగినదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్ యర్రగొండపాలెంలో నూతనంగా నిర్మించిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చారు. నూతనంగా నిర్మించిన గృహాన్ని ఆయనతో పాటు జడ్పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించారు. ఈ సంధర్భంగా జరిగిన సభలో మంత్రి సురేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయంగా అభివృద్ధి చెందాలని కోరారు. జడ్పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ జడ్పిటిసి విజయభాస్కర్ రాజకీయంగా ఉన్నత విలువలతో కూడిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, త్రిపురాంతకం మాజీ ఎంపిపి ఆళ్ల ఆంజనేయరెడ్డి, తహశిల్దార్ కె రవీంద్రారెడ్డి, పాస్టర్ మోషే, విజయకుమార్, జడ్పి కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా పాల్గొన్నారు,



ప్రజలతో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం: వరికూటి

ప్రజాశక్తి-కొండపి

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. శుక్రవారం నాడు మండలంలోని ఇలవర గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయనుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలంలోని వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

తెలుగు యువత అధికార ప్రతినిధిగా వసంతరాయుడు

ప్రజాశక్తి-కొండపి

తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం తెలుగు యువత రాష్ట్ర కమిటీలో కొండపి మండలం, అనకర్లపూడి గ్రామానికి చెందిన కొర్రపాటి వీర బోగు వసంతరాయుడుకి స్థానం లభించింది. వసంతరాయుడును తెలుగుయువత అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ పదవి రావటానికి సహకరించిన కొండపి శాసన సభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామికి, రాష్ట్ర కార్యనిర్వహణకార్యదర్శి దామచర్ల సత్యకు వసంతరాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామితో కలిసి టిడిపి అధినేత చంద్రబాబునాయుడును కలిసి.. కృతజ్ఞతలు తెలియజేశారు.



చంద్రబాబుతో వసంతరాయుడు

ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-దొనకొండ

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ అవార్డులు అందుకున్న గ్రహీతలకు ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి ఆధ్వర్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు శుక్రవారం సన్మానించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామాంజనేయులు, మండల పరిషత్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ రవిచంద్రారెడ్డి, దొనకొండ విద్యుత్ లైన్‌మెన్ టి.రాజ్‌కుమార్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

సాంకేతికతతో విద్యార్థులు ఉన్నత స్థానాలకు..

ప్రజాశక్తి-టంగుటూరు

విద్యార్థులు తమ విద్యానంతరం ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు సాంకేతికత ఎంతగానో ఉపకరిస్తుందని కాంటినెంటల్ ఐటి సైంటిస్ట్ ఎం నిఖిల్ రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ తతీయ సంవత్సరం విద్యార్థులకు మిషన్ లెర్నింగ్ అలగారిథమ్స్‌పై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మిషన్ లెర్నింగ్‌లోని పలు మెళకువలను విద్యార్థులకు వివరించారు. డేటా ప్రాసెసింగ్ లో ఉపయోగించే కొన్ని అల్గారిథమ్స్‌పై సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు లేవనెత్తిన పలు అంశాలపై వారు వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ జీవీకే మూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి దారా సురేష్, పఠాన్ హుసేన్ బాషా, అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్ గిరిబాబు, కళాశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

డేటా సైంటిస్ట్ నిఖిల్‌రెడ్డి



మాట్లాడుతున్న డేటా సైంటిస్ట్ నిఖిల్‌రెడ్డి

అనుమతి లేని వెంచర్లు కనిపించవా?

'ప్రజాసంఘాల ఐక్యవేదిక కార్యాచరణ' కమిటీ విమర్శ

ప్రజాశక్తి-కనిగిరి

అనుమతి లేని వెంచర్లలో ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నా అధికారులు తమకేమీ పట్టదన్నట్లు మిన్నకుండిపోతున్నారని ప్రజాసంఘాల ఐక్యవేదిక కార్యాచరణ కన్వీయంగ్ కమిటీ నాయకులు విమర్శించారు. వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్యాచరణ కన్వీయంగ్ కమిటీ ఏర్పాటైంది. కన్వీనర్‌గా పాలూరు రమణారెడ్డి, కమిటీ సభ్యులుగా జిపి.రామారావు, పివి.శేషయ్య, డి.మల్లికార్జున్, పి.మోహన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అక్రమ వెంచర్లపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, తప్పు చేసే అధికారులపై చర్యలు చేపట్టాలని కోరుతూ ఆందోళన చేపట్టేందుకు నిర్ణయించారు. కొన్ని సంవత్సరాలుగా కనిగిరిలో రియల్‌వ్యాపారం జోరుగా సాగుతోందని, ప్రజలు మోసపోతున్నారని పేర్కొన్నారు. వెంచర్ల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులను సస్పెండ్ చేయాలని కోరారు.



మాట్లాడుతున్న కమిటీ నాయకులు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి: డిపిఒ

ప్రజాశక్తి-కొండపి

గ్రామాలలో ఉండే గృహాల చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై, ఆరోగ్య సిబ్బందిపై ఉందని డిపిఒ నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు కొండపి పంచాయతీకి సంబందించిన చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించానికి డయొ వచ్చారు. ఈ సందర్భంగా కొండపి పంచాయితీలోని ముక్కోడిపాలెం గ్రామ పొలాలలో గతంలో ఏర్పాటుచేసిన చెత్త సంపద కేంద్రం చాలా దూరంగా ఉందని.. దగ్గర ప్రాంతాలను పరిశీలించారు. జాళ్లపాలెం రోడ్డులో స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో యంపిడివో బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి బిళ్ల అంకయ్య పాల్గొన్నారు.



నీళ్ల తొట్లను పరిశీలిస్తున్న డిపిఒ నారాయణరెడ్డి

'యువ గళం' విజయవంతమవ్వాలి

టిడిపి నేతల ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-పామూరు

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని మాజీ జడ్పీటిసి బొల్లా మాల్యాద్రి కోరారు. తొలుత పామూరులో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి.. నివాళులర్పించారు. తరువాత పాదయాత్రగా వెళ్లి.. సత్యనారాయణస్వామి గుడిలో పూజలు చేశారు. దర్గాలో, సిఎస్‌పురం రోడ్‌లోని చర్చిలో ప్రార్థనలు చేశారు. పాదయాత్రలో తడికమళ్ళ సుబ్బారావు, పందిటి హరీష్, పామూరు టౌన్ అధ్యక్షులు షేక్ కాజా రహమతుల్లా, మండల తెలుగు యువత అధ్యక్షులు హరిబాబు, టౌన్ అధ్యక్షులు మండల మైనార్టీ సెల్లార్ అధ్యక్షులు గౌస్ బాషా పాల్గొన్నారు.

కొండపి: నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని గంగా పార్వతీ పరమేశ్వర శివాలయంలో టిడిపి నాయకులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటి అధ్యక్షులు బూదవాటి సోమయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి సీతమ్మ, నేతి రవి, ఈదర కిరణ్, కందిమల్ల రమేస్, బూదవాటి కిరణ్, దత్తాత్రేయ, నాని, వెంకటేష్, గణేష్, బాలకృష్ణ, రమేష్, జాను, బ్రహ్మం, కార్యకర్తలు పాల్గొన్నారు.

టంగుటూరు: యువగళం పాదయాత్ర ప్రారంభంతోనే ప్రతిపక్షాల గుండెలలో గుబులు మొదలైందని మండల టిడిపి నాయకులు ధ్వజమెత్తారు. శుక్రవారం నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల టిడిపి నాయకులు టంగుటూరులో సమావేశమయ్యారు. వారు స్థానిక పోలేరమ్మ గుడిలో పూజలు చేసి ర్యాలీగా బస్ స్టాప్ సెంటర్‌కు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహంవద్ద నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, టంగుటూరు మండల, పట్టణ టిడిపి అధ్యక్షులు కామని విజయకుమార్, కామని నాగశ్రీను, టంగుటూరు సర్పంచ్ మద్దిరాల మమత పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: లోకేష్‌కు మద్దతుగా మండల కన్వీనర్ ఏరువ మల్లిఖార్జునరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నటరాజ్ సెంటర్ నుంచి గణపతి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సుధాకర్‌రెడ్డి, చంటి, సుబ్బరత్నం, వెంగళరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.



పామూరులో పాదయాత్ర చేస్తున్న టిడిపి నాయకులు



సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి మాధవి

ప్రజలకు సకాలంలో సేవలందించాలి

ప్రత్యేకాధికారి మాధవి

ప్రజాశక్తి-జరుగుమల్లి

సచివాలయంలో సిబ్బంది అందరూ ప్రజలకు అందుబాటులో వుండి సేవలను సకాలంలో వేగవంతంగా అందించాలని మండల ప్రత్యేకాధికారి జి.మాధవి అన్నారు. మండలంలోని వావిలేటిపాడు గ్రామ సచివాలయాన్ని మండల ప్రత్యేకాధికారి గ్రంధి మాధవి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ పి.రామకృష్ణ మాట్లాడుతూ ఈకేవైసీని మూడు రోజులలో పూర్తి చేయాలని సచివాలయ సెక్రటరీని, సిబ్బందిని ఆదేశించారు.

గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి

జగనన్న కాలనీల నిర్మాణం వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి మాధవి పేర్కొన్నారు. జరుగుమల్లి సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.రామకృష్ణ, ఆర్‌డబ్లుయస్ ఏఈ పి.రమేష్, ఈఓపిఆర్‌డి సిహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తే..ప్రమాదాల నివారణ

మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మాధవరావు

ప్రజాశక్తి-మార్కాపురం

మానవ తప్పిదాలతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, నిబంధనలు పాటిస్తే ఎక్కువగా జరుగుతున్న ప్రమాదాలు నివారించగలమని మార్కాపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.మాధవరావు పేర్కొన్నారు. ఆర్‌టిసిలో రోడ్డుభద్రతా వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక ఆర్‌టిసి డిపోలో డ్రైవర్లకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో మాధవరావు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. వాహనాలు కండీషన్ తప్పి జరిగే ప్రమాదాలు చాలా తక్కువన్నారు. ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాలు మానవ తప్పిదాలతో జరుతున్నాయని అందరికీ తెలుసన్నారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ శశికుమార్, డిపో మేనేజర్ ఎఎస్ నరసింహులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాధవరావు



మాట్లాడుతున్న ఎంపిపి ఉషామురళి

మండల అభివృద్ధికి కృషి చేయాలి: ఎంపిపి

ప్రజాశక్తి-దొనకొండ

ఈ ఏడాదిలో చేయాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి.. అవసరమైన నిధులు సమీకరించి అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి బొరిగొర్ల ఉషామురళి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ అధ్యక్షతన మండల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రానున్న వేసవిలో తాగునీరు పుష్కలంగా ప్రజలకు అందించే ఏర్పాటుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశానికి విద్యుత్, ఇరిగేషన్ అధికారులు రాలేదని, వారికి నోటీసులు ఇవ్వాలని ఎంపీడీఓను ఆదేశించారు. రేషన్‌కార్డులలో మార్పులు,చేర్పులకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఎంఆర్ఓ వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌కుమారి, ఎంపీడీఓ వసంతరావునాయక్, ఈఓఆర్‌డీ ఎస్.డేవిడ్, జడ్‌పీటీసీ మురికిపూడి సుధాకర్, వైస్ ఎంపీపీ వడ్లమూడి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ షేక్.గఫార్ పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు బహూకరణ

ప్రజాశక్తి-ముండ్లమూరు

మండలంలోని మారెళ్ల గ్రామంలో ఎస్సీ హాస్టల్‌కి రూ.12 వేలు విలువ చేసే వెయ్యి లీటర్ల సింటెక్స్ వాటర్ ట్యాంకును హాస్టర్ వార్డెన్ భూమా నరసింహారావు బహుకరించారు. కార్యక్రమంలో ముండ్లమూరు మండల జెడ్‌టిసి సభ్యుడు తాతపూడి మోజెస్ రత్నరాజు పాల్గొన్నారు.

వేటపాలెంలో పడకేసిన పారిశుధ్యం

- వీధుల్లో పేరుకు పోయిన చెత్తకుప్పలు
- రాకపోకలకు ప్రజల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-వేటపాలెం

వేటపాలెం పంచాయతీలో పారిశుధ్యం పడకేసింది. వీధుల్లో చెత్తకుప్పలు ఎక్కడికక్కడ పేరుకుపోతుండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. కుక్కలు, పందులు చెత్తకుప్పల్లో సంచరిస్తుండటంతో దుర్గంధం మరింతగా వెదజల్లుతోంది. దీంతో వీధుల్లో రాకపోకలు సాగించే సమయంలో ప్రజలు ముక్కులు మూసుకోవాల్సి వస్తుంది. ప్రధానంగా సర్వోదయకాలనీ, ఇందిరా కాలనీ, నాయునిపల్లి పోలేరమ్మగుడి ట్రాన్స్‌ఫార్మమ్ వద్ద, గౌడాస్ శ్మశాన వాటిక గోవిందప్పపురం కూడలి, పోలీస్‌స్టేషన్ ఎదుట, పిల్లలపార్క్, బిబిహెచ్ జూనియర్ కాలేజి వెనుక బజారు, రైల్వేస్టేషన్ నుంచి సర్వోదయకాలనీ లోనికి వెళ్లే



చెత్త కుప్పల్లో స్వైరవిహారం చేస్తున్న పందులు, కోళ్లు

దారిలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చెత్తకుప్పలు పేరుకుపోయాయి. ఇక్కడ పదిరోజులకు ఒకసారి కూడా చెత్తను తొలగించం లేదు. దీంతో దోమల ఉధృతి పెరిగింది. దోమల కారణంగా ప్రజలకు కంటి మీద కునుకే ఉండటం లేదు. పంచాయతీ కార్యాలయం ఎదుట మురుగు కాలువ పొంగి రహదారిపై ప్రవహిస్తోంది. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ రహదారిలో



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పేరుకు పోయిన చెత్త

ఎస్‌బిఐ ప్రధానశాఖ, బిబిహెచ్ జూనియర్ కాలేజిజీ, రైల్వేస్టేషన్, సంతరావూరు వెళ్లే ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. మురుగునీటి కారణంగా వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుధ్యాన్ని మెరుగు పర్చాలని ప్రజలు కోరుతున్నారు. దోమల బెడద నుంచి కాపాడాలని వేడుకుంటున్నారు.

ఇంకొల్లులో ఆమంచి పర్యటన

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్



డ్రైనేజీని పరిశీలిస్తున్న ఆమంచి కృష్ణమోహన్

వైసిపి పర్చూరు నియోజక వర్గ ఆమంచి కృష్ణమోహన్ శుక్రవారమూ ఇంకొల్లులో పర్యటించారు. తొలుత బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కృష్ణనగర్‌లోని కృష్ణమందిరంలో పూజలు నిర్వహించారు. ఇటీవల డాక్టర్ కొడాలి ధర్మానందరావు కుమారుడు ప్రభాకర్ మృతి చెందటంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆటో నగర్ యూనియన్ నాయకులతో మాట్లాడారు. ముస్లీం కాలనీలో డ్రైనేజి వ్యవస్థ దుర్భరంగా ఉందని కాలనీ వాసులు ఆమంచి దృష్టికి తీసుకొచ్చారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రామ్‌నగర్ కాలనీని సందర్శించి అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో డ్రైనేజీ, రోడ్డు సమస్యలు ఉన్నట్లు సమస్యలు స్థానికులు వివరించారు. ఆమంచి ఇంకొల్లులో డ్రైనేజి, రోడ్ల సమస్యలను గుర్తించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించి సమస్యలు వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బండారు అనూష రాజ్‌కుమార్, వైసిపి మండల బండారు ప్రభాకర్‌రావు, వైస్ ఎంపిపి తూమాటి చలమయ్య, సర్పంచి ఏజర్ల ప్రసన్న సైమన్‌బాబు, కో ఆప్షన్ సభ్యులు షేక్ సుబాని, ఉపసర్పంచి సయ్యద్ లతీఫ్, ఎంపిటిసి షేక్ హాయేషాబుడే, షేక్ ఉస్మాన్, షంషుద్దీన్, కృష్ణుడు, నాని, శ్రీనివాసరెడ్డి, షమీమ్, మాలిక్, ఖాశిం, ధనుంజయరాజు, సుబ్బారావు పాల్గొన్నారు.

నేడు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సమావేశం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

బాపట్ల జిల్లా పరిధిలోని మార్టూరు, ఇంకొల్లు,పర్చూరు, చీరాలలో ఎపి ఎస్‌ఆర్‌టిసికి చెందిన ఖాళీ స్థలాల్లో వ్యాపారం నిర్వహించుకునే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు 15 సంవత్సరాల పాటు లీజు ప్రాతిపదికన స్థలాన్ని కేటాయించనున్నట్లు అద్దంకి డిపో మేనేజర్ బెల్లం రామమోహనరావు తెలిపారు. చీరాల డిపో ఆవరణలో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్న సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9959225697, 9959225691 సెల్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలి : ఎంపిపి

ప్రజాశక్తిభట్టిప్రోలు



మాట్లాడుతున్న ఎంపిపి లలిత కుమారి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నిరంతరం గర్భిణులు, బాలింతలకు అందు బాటులో ఉండాలని ఎంపిపి డి.వి. లలితకుమారి తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కన్వర్జెన్సీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ 0 నుంచి 5 ఏళ్ల లోపు పిల్లలు వయస్సుకు తగ్గ బరువు ఉండేవిధంగా అంగన్‌వాడీలు చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణులు, చిన్నారులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ఉదయ్ భాస్కరి, డాక్టర్ పద్మజ, హెల్త్ సూపరవైజర్ మాతయ్య, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

చైతన్య సభ కరపత్రాలు ఆవిష్కరణ

అద్దంకి : స్థానిక అంబేద్కర్ సామాజిక పరివర్తన భవనంలో అద్దంకి నియోజకవర్గ అధ్యక్షుడు మందా జోసఫ్ ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు బహుజన సమాజ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అద్దంకి పట్టణ అధ్యక్షుడిగా కొత్త నాగార్జున, బహుజన వాలంటరీ ఫోర్స్ నియోజకవర్గం కన్వీనర్‌గా దేవరకొండ హరీష్‌ను నియమించారు. అనంతరం బహుజన రాజ్యాధికార చైతన్యసభ కరపత్రాలను విడుదల చేశారు. బహుజన రాజ్యాధికారి యాత్ర కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి బాబూరావు , ఎస్‌సి,ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్‌టిసి రాష్ట్ర అధ్యక్షుడు నక్కా కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జనవరి పండుగ

ప్రజాశక్తి-రేపల్లె



చర్చిని ప్రారంభిస్తున్న వెంకట్రావు

మండల పరిధిలోని నల్లూరిపాలెం ఎస్‌సికాలనీ చర్చి ఆవరణలో జనవరి పండుగ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బసవయ్య అండ్ నాగేంద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలవర్తి వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వెంకటరావు స్వాగతం పలికారు. అనంతరం కాలనీలో నూతనంగా నిర్మించిన చర్చిని వెంకటరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఫాదర్ మేకా ప్రసాదరావు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా యలవర్తి వెంకట్రావు మాట్లాడుతూ పురాతనమైన, చారిత్రా త్మకమైన నల్లూరిపాలెం గ్రామంలో పేరు ప్రఖ్యాతులు గాంచిన ఆర్‌సిఎం చర్చిలో జనవరి మాస పండుగను ప్రజలందరూ కలసి జరుపుకోవటం అభినందనీయమని తెలిపారు. గ్రామ అభివద్ధికి బసవయ్య అండ్ నాగేంద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రేపల్లె నియోజకవర్గం అధ్యక్షుడు నల్లూరి కిషోర్ చొప్పర సుబ్బారావు, కె.రవి, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో నేత్రదానం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్



వెంకటేశ్వర్లు (ఫైల్)

ఇంకొల్లుకు చెందిన తూమాటి వెంకటేశ్వర్లు (74) మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేశారు. రోటరీ అవయవదాన సభ్యులు సోమేపల్లి రామ్మోహన్‌రావు, జెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గుంటూరు శంకర కంటి వైద్యశాల వైద్యులు రియా, రుతుజా, మేఘన తదితరులు వెంకటేశ్వర్లు కార్నియాలు సేకరించారు. నేత్రదానం చేసినందుకు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు భవనం అంజిరెడ్డి, కరి కమలేశ్వరరావు, కోశాధికారి వి. శ్రీమన్నారాయణ తదితరులు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు కవిత, లలిత, ప్రసాద్, రాములు అభినందించారు.

మండపం నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరులోని వైజంక్షన్ వద్ద నిర్మాణంలోనున్న అభయాంజనేయ స్వామి 95 అడుగుల విగ్రహం వద్ద కల్యాణ మండప నిర్మాణానికి ఆలా అనీల్ కుమార్ దంపతులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కీర్తిశేషులు తులసి చినకృష్ణయ్య ధర్మపత్ని సీతారావమ్మ, కీర్తిశేషులు ఆలా సుబ్బారావు జ్ఞాపకార్థం కుమార్తె ఆలా ధనలక్ష్మి, కుటుంబ సభ్యులు కల్యాణ మండప నిర్మాణానికి ఆయ్యే ఖర్చును విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా దాతలకు కమిటీ అధ్యక్షులు కోట హరిప్రసాద్, మరియు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తులసి భువనేశ్వరరావు, ముక్క బాలాజీ, తులసి భాస్కర్, మాజీ ఎంపిపి కొల్లా వెంకట్రావు, కమిటీ సభ్యులు వి.రవి, కఠారి సురేంద్ర, తులసి శివనాగేశ్వరరావు, రంగిశెట్టి ఆంజనేయులు, గడ్డిపాటి శివనాగేశ్వరరావు, గాజుల రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సంచార పశు వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి

పాడి రైతుల శ్రేయస్సుకు పథకాలు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

పాడి, రైతుల శ్రేయస్సుకు రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు మండల పరిషత్ అధ్యక్షుడు మత్తి దివాకర రత్న ప్రసాద్ తెలిపారు. డాక్టర్ వైయస్సార్ సంచార పశుఆరోగ్య సేవా వాహనాన్ని శుక్రవారం ఎంపిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పాడి రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కషి చేస్తున్నట్లు తెలిపారు. వారి శ్రేయస్సే ధ్యేయంగా ముఖ్యమంత్రి వివిధ రకాల పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి. శ్రీనివాసరావు, డాక్టర్ వెంకటరమణ, గ్రామ సర్పంచి దేవరకొండ వాణి, ఎంపిటిసి నరసింహారావు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు వేటపాలెంకు కొమ్మినేని రాక

ప్రజాశక్తి-వేటపాలెం

ఎపి ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు వేటపాలెం సారస్వతనికేతన్‌ను సందర్శించనున్నట్లు జిల్లా సమాచార, పౌర సంబందాల ఏడీ తన్నీరు మోహన్‌రాజు తెలిపారు. ఉదయం పది గంటలకు శ్రీనివాసరావు గ్రంథాలయాన్ని సందర్శిస్తారని ఆయన తెలిపారు. అనంతరం విలేకర్లతో మాట్లాడతారని మోహన్‌రాజు తెలిపారు.

29న జెవివి శిక్షణా తరగతులు

జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జనవిజ్ఞానవేదిక కార్యకర్తల జిల్లా స్థాయి శిక్షణా తరగతులు గిద్దలూరులోని అభిలాష్ మినీ ఫంక్షన్ హాలులో ఈనెల 29న ఉదయం నిర్వహిస్తున్నట్లు జెవివి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.జయప్రకాష్ తెలిపారు. ఈ శిక్షణా తరగతులలో మానవ పరిణామ క్రమం, సైన్స్-ఎదుర్కొంటున్న సవాళ్లు, గ్లోబల్ వార్మింగ్-పర్యావరణ పరిరక్షణ అనే అంశాలపై నెల్లూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ షేక్ కాలేషా సాహెబ్, సివిల్ సర్జన్ డాక్టర్.బి.శరత్ ఉపన్యసిస్తారన్నారు. జెవివి రాష్ట్ర నాయకులు కుర్రా రామారావు, పి.స్వరూప రెడ్డి, కె.సుబ్రహ్మణ్యం, షేక్ ఖాజా హుస్సేన్ శాస్త్రీయ సమాజ ఏర్పాటుకై జెవివి చేపట్టాల్సిన కర్తవ్యాలపై వివరిస్తారన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి జెవివి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

దర్శి కమిషనర్‌కు సన్మానం

ప్రజాశక్తి-దరిశి

దరిశి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన కమిషనరు మంజునాథ్‌గౌడ్‌ను ఎఐటియుసి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. స్థానిక గుజ్జుల సరళాదేవి భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాన్, మధు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

29న యాదవ ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఈ నెల 29 వ తేది ఆదివారం సాయంత్రం 4 గంటలకు మార్కాపురం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం నందు అఖిల భారత యాదవ మహా సంఘం ఆధ్వర్యంలో జరిగే యాదవ ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవ సోదరులు పెద్ద ఎత్తున హాజరై ఈ ఆత్మీయ సమ్మేళనా కార్యక్రమంను జయప్రదం చేయాలని అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర నాయకులు పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. స్థానిక కంభం రోడ్డులోని బీసీ భవన్ నందు శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం నందు నాయకులు పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్, గుమ్మ గంగరాజు యాదవ్, పల్లెబోయిన వెంకటరాజు యాదవ్, ముంగమూరి పోలయ్య యాదవ్, ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, బుర్రి వెంకటేశ్వర్లు యాదవ్, నాలి కొండయ్య యాదవ్ పాల్గొన్నారు.



పెట్లూరు గ్రామ పొలాల్లో పంటలను పరిశీలిస్తున్న జేసీ

వేసిన పంటే నమోదు చేయాలి

జాయింట్ కలెక్టర్ యం.అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి-కొండపి

గ్రామాలలో రైతులు ఏ పంటలు వేశారో ఆ పంటలు మాత్రమే నమోదు చేయించుకోవాలని జాయింట్ కలెక్టర్ యం.అభిషక్త్ కిషోర్ రైతులకు తెలియచేశారు. శుక్రవారం నాడు కొండపి మండలంలో పెట్లూరు , నెన్నూరుపాడు గ్రామంలో పంట పొలాలను సూపర్ చెక్ చేయడానికి జాయింట్ కలెక్టర్ వచ్చి సందర్శించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రైతులందరూ తప్పకుండా పంట వేసిన తర్వాత పంట నమోదు చేసుకోవాలని,చ ఏ పంటను వేశారో ఆ పంట మాత్రమే గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. తద్వారా ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నస్టాల వల్ల పంట నష్టపరిహారం , పంట భీమా, ఇతర ఉపయోగాలు ఉంటాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఒంగోలు ఆర్‌డివో వి.శ్వేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అదికారిఎస్.శ్రీనివాసరావు, సింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ.నిర్మలకుమారి, కొండపి తహశీల్దారు పి.సింగారావు, మండల వ్యవసాయ అదికారి వి.ఆరము, ఆర్.ఐ హనుమంతరావు, విఏఏ ఇట్లా పద్మ, విఆర్‌వో కొండలరావు, సర్వేయర్ మరియు రైతులు పాల్గొన్నారు.

గ్రానైట్ అనుమతుల కోసం అభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-పిసిపల్లి

గ్రానైట్ అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకోవడంతో ప్రకాశం జిల్లా జెసి అభిషిక్త్‌కిశోర్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామస్తులతో బహిరంగంగా అభిప్రాయ సేకరణ చేపట్టారు. తిరుమలసాయి గ్రానైట్ ఎక్స్‌పోర్ట్సు అండ్ ఇన్‌ఫోర్ట్సు వారు బ్లాక్ గ్రానైట్ అనుమతుల కోసం గతంలో ప్రభుత్వానికి ధరఖాస్తులు చేసుకున్నారు. వీరి అనుమతుల కోసం ప్రజాభిప్రాయసేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా కొందరు గ్రామస్తులు పొలాలలో బ్లాస్టింగ్ కొరకు అనుమతులు ఇస్తే చుట్టు ప్రక్కల గ్రామాల్లో కూడా ఇల్లు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. చిన్నచిన్న రోడ్లలో భారీ వాహనాలు తిరగడం వల్ల రోడ్లు మరమత్తులకు గురవుతున్నాయని, దుమ్ము, దూళి మూలంగా పశువులు, మేకలు లాంటి వాటికి ఇబ్బందికరంగా ఉండడంతో అనారోగ్యంకు కారణమవుతుందన్నారు. దీని వలన కొందరు వ్యక్తులకు ఆదాయం తప్ప చుట్టు ప్రక్కల గ్రామస్తులకు ఎలాంటి ప్రయోజనం లేదని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ముద్దపాడు, వాకంవారిపల్లి దళితులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. గతంలో ఏర్పాటు



అభిప్రాయం తెలుపుతున్న రైతులు

చేసిన క్వారీ వలన కొందరికి ప్రమాదాలు జరిగాయని తెలిపారు. సరైన రోడ్లు, తాగునీటి సౌకర్యం లేకపోవడం వలన ఎక్కువ మంది ఇబ్బందులు పడతారని తెలిపారు. మరికొందరు పరిశ్రమలు రావడం వలన కొద్ది మేరకు ఉపాధి దొరుకుతుందని అభిప్రాయపడ్డారు. ముద్దపాడు రెవిన్యూ పరిధిలో సర్వే నెం.111/2లో 4.834 హెక్టార్ల భూమిలో ఏర్పాటు చేసేందుకు ధరఖాస్తు చేసినట్లు వారు తెలిపారు. ఈ అభిప్రాయ సేకరణలో ఎపి కాలుష్య నియంత్రణ మండలి వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎపి కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ఇ.నాగిరెడ్డి, కనిగిరి ఆర్‌డిఓ సందీప్, పిసిపల్లి డిప్యూటి తహశీల్దార్ ఎం.శ్రీనివాసులు, సర్పంచి, తదితరులు పాల్గొన్నారు.

'యువగళం'కు మద్దతుగా బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 400రోజుల పాటు చేపట్ట నున్న యువగళం పాదయాత్రకు సంఘీభావంగా టిడిపి శ్రేణులు సర్వమత ప్రార్ధనలు చేశారు. టిడిపి రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ గారి ఆదేశాల మేరకు నారా లోకేష్‌కు మద్దతుగా చేపట్టిన బైక్ ర్యాలీలో టిడిపి శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత కోర్టు సెంటర్‌లోని శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో 108 కొబ్బరి కాయలు కొట్టి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం జెఎంబి చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. తరువాత మస్తాన్ దర్గా వద్ద ప్రత్యేక దువా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ 400 రోజుల



లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్న టిడిపి నేతలు

యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వై వి సుబ్బారావు, మంత్రి శ్రీనివాస రావు, కామేపల్లి శ్రీనివాస రావు, కొఠారి నాగేశ్వరరావు, గార్లపాటి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరెడ్డి, దాయినేని ధర్మా, పాల్గొన్నారు.



కుప్పం యువగళం వేదికపై అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ గారు, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కొండపి శాసనసభ్యులు డిబివి స్వామి, రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు ఉగ్ర, బివి జయనాగేశ్వరరెడ్డి తదితరులు..

– ప్రజాశక్తి, ఒంగోలు

నేడు రథసప్తమి వేడుకలు

ప్రజాశక్తి-మార్కాపురం

తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో మార్కాపురంలో మాత్రమే రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయని, ఈ వేడుకలను జయప్రదం చేయాలని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పెనుగొండ కేశవరావు, రథసప్తమి సేవా సంఘం చైర్మన్ యక్కలి కాశీవిశ్వనాథంలు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక చెన్నకేశవ ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రథసప్తమి సందర్భంగా సప్త వాహనాలపై ఉత్సవాలు వైభవంగా జరుగుతాయన్నారు. శనివారం ఉదయం 5 గంటలకు సూర్యప్రభ వాహనంతో వేడుకలు ప్రారంభం అవుతాయన్నారు. రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహనంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. సాయంత్రం వేళ 5 గంటల నుంచి 7 గంటల వరకు దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలతో వెండి రథంపై కన్నుల పండుగలా ఉత్సవం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు విరివిగా చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్రంలో మరెక్కడా ఈ విధంగా జరగదని, తిరుపతి తరువాత మార్కాపురంలో మాత్రమే అని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యక్కలి కాశీవిశ్వనాథం

'గడపగడపకూ'లో సమస్యలన్నీ పరిష్కరిస్తాం..

ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం మున్సిపాలిటీలోని 14వ వార్డులో 7వ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ సమస్యలు తెలుసుకునేందుకు మీ ఇంటి వద్దకు రావడం జరుగతోందన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలతో పాటు మీకు అర్హత ఉండీ సంక్షేమం అందకపోయినా చెప్పవచ్చన్నారు. సంక్షేమం రాని వారికి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. వార్డుల్లో నీటి సమస్య లేకుండా పనిచేశామన్నారు. రహదారులు, మురుగు కాలువలు ఒక్కొక్కటిగా నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఇటీవల నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులతో పాటు మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి గృహ ప్రవేశాలు

మండల ప్రత్యేక అధికారి అన్నపూర్ణ

ప్రజాశక్తి-కొండపి

ఉగాది నాటికి కొండపి మండలంలో 19 పంచాయితీ పరిదిలో జగనన్న కాలనిలో 93 గృహాలు పూర్తి చేసి గృహప్రవేశాలు జరగాలని మండల ప్రత్యేక అధికారి అన్నపూర్ణ అదికారులకు తెలియచేశారు. శుక్రవారం నాడు కొండపి సచివాలయం -1 నందు మండల వివిద శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉన్నత అదికారలు అదేశాల మేరకు కొండపి మండలంలో 93 గృహాలు పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందని దానిని ప్రతి ఒక్క అదికారి దృష్టిలో పెట్టుకొని ఉగాది నాటి పూర్తి చేసే విదంగా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని అన్నపూర్ణ తెలియచేశారు.

'పద్మభూషణ్' ఇవ్వటానికి ప్రాతిపదిక ఏమిటి..?

హేతువాద సంఘం ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

పద్మభూషణ్ పురస్కారం ఇవ్వటానికి ఉన్న ప్రాతిపదిక ఏంటో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని ఎపి రాష్ట్ర హేతువాద సంఘం అధ్యక్షులు నార్నె వెంకట సుబ్బయ్య శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. పద్మశ్రీ, పద్మభూషణలు, భారతరత్న, నోబెల్ ప్రైజ్‌లు సమాజానికి వారు చేసిన సేవలను బట్టి ఆయా రంగాలలో వారిని గౌరవించడం జరుగుతోదన్నారు. ఇటీవల చిన్నజియ్యర్‌కి పద్మభూషణ్ ఇవ్వటమన్నది ప్రశ్నార్ధకంగా ఉందన్నారు. ఆయన ఇప్పటి వరకు చేసిందేంటని నిలదీశారు. ఒక కర్రకు గుడ్డ చుట్టుకొని రామానుజ మతస్తునిగా బోధనలు చేస్తున్నాడని వివరించారు. సనాతన వాదికి పద్మభూషణ్ ఇవ్వడం సరికాదన్నారు.